**THE CAGED VIRGIN**
**Ayaan Hirsi Ali**

# మతపంజరంలో కన్య

అనువాదం
**వెనిగళ్ళ కోమల**



# విషయ సూచిక

ముందుమాట

భూమిక

ఇస్లాం తెరలను ఛేదించటం

1. ముస్లిం వనితలారా! లేవండి; మీ హక్కుల కోసం పోరాడండి. 1

2. మనం మనల్ని ఎందుకు విమర్శించుకోలేకపోతున్నాం? 9

3. చెరలో కన్య 18

4. మనకొక వోల్టేర్ కావాలి 41

5. తప్పు ఎక్కడ జరిగింది ? 49

6. నేను స్వేచ్ఛాజీవిగా మారిన విధానం క్లుప్తంగా వివరిస్తాను. 73

7. రాజకీయవేత్తనవటం నా అభిమతం కాదు. 86

8. బిన్‌లాడెన్‌కి పీడకలవంటగా ! ఇర్షద్‌మంజీతో ఇంటర్వ్యూ 95

| | | |
|---|---|---|
| 9. | స్వేచ్ఛను అనుక్షణం కాపాడుకోవలసి ఉంటుంది. | 100 |
| 10. | నలుగురు మహిళల జీవితాలు | 107 |
| 11. | గృహ హింసను సమర్థవంతంగా ఎదుర్కోవటం ఎలా? | 116 |
| 12. | జననాంగాలు కోసి కుట్టటం (సున్తీ) సహించకూడదు. | 121 |
| 13. | ఇల్లు విడిచి, బయటపడాలనుకునే, ముస్లిం స్త్రీలకు పనికివచ్చే పది సూత్రాలు | 131 |
| 14. | సబ్‌మిషన్ (లొంగుబాటు) పార్ట్ - 1 (ఒకటవ భాగం) | 141 |
| 15. | ఇస్లాంలో ఆత్మ విమర్శ అవసరం | 151 |
| 16. | ఒక విశిష్ఠ యువతి ఇక్కడ కథానాయకురాలు | 163 |
| 17. | ఆలోచనలో స్పష్టత కావాలి | 171 |

# 1

# ముస్లిం వనితలారా! లేవండి; మీ హక్కుల కోసం పోరాడండి.

నేను 1969లో సోమాలియాలో పుట్టాను. ఇస్లామిక్ కుటుంబంలో పెరిగాను. మా నాన్న హిర్సీమగన్, పేరున్న ప్రతిపక్ష నాయకుడు. ఆయన మహమ్మద్ సయ్యద్ బర్రె నియంతృత్వాన్ని సవాల్ చేశాడు. 1975, 1976లో ఆయన సోమాలియా వదిలి పారిపోయే పరిస్థితులేర్పడ్డాయి. మేమంతా సౌదీ అరేబియా వెళ్ళి, అటునుండి ఇథియోపియా చేరి, చివరిగా కెన్యా చేరాం.

నా 22వ యేట నాన్న నా పెళ్ళి ఒప్పందం, తన మేనల్లునితో చేశాడు. ఆ పెండ్లి జరిగి ఉంటే నేను గృహిణిగా, తల్లిగా మిగిలిపోయేదాన్ని. పెండ్లి క్రతువు కెనడాలో జరగవలసి ఉండగా, నేను నెదర్లాండ్స్ పారిపోయాను. అక్కడ నాకు ఆశ్రయం లభించింది. డచ్ నేర్చుకున్నాను. దుబాసీగా, చాలా చోట్ల పనిచేశాను -- గర్భస్రావ క్లినిక్కుల్లోనూ, స్త్రీ శరణార్థుల శిబిరాలలోనూ పనిచేశాను. రాజనీతి శాస్త్రంలో పట్టభద్రురాలనయ్యాను.

ఇది పదేళ్ళ క్రితం సంగతి. నెదర్లాండ్స్‌లో పని చేస్తూనే, చదువు కొనసాగించాను. అక్కడ నా అభిప్రాయాలను వెలిబుచ్చగలిగాను. వార్తాపత్రికలు, మేగ్‌జైన్లు, టెలివిజన్, రేడియోల ద్వారా ఇస్లాంను, అది పాటించేవారిని విమర్శించాను. నా వ్యాఖ్యలు తీవ్ర ప్రతిఘటనకు దారి తీసాయి. నెదర్లాండ్స్‌లో,

పశ్చిమ యూరోప్‌లో ఉన్న ముస్లిం స్త్రీలను దీన స్థితి నుండి కాపాడాలని గళమెత్తాను. అదే నన్ను, మొదట లేబర్ పార్టీ నుండి, తరువాత లిబరల్ పార్టీ (అక్టోబరు, 2002) నుండి పార్లమెంటు సభ్యురాలను చేసింది. నేను పార్టీ మారినందుకు కూడా తీవ్ర విమర్శనెదుర్కొన్నాను. అమెరికాలో అయితే డెమోక్రటిక్ పార్టీ నుండి, రిపబ్లికన్ పార్టీకి మారినంత పెద్ద విషయం అది. లేబర్ పార్టీని మోసం చేశానని కూడా కొందరు బాధపడ్డారు. కాని నేను ఆ మార్పుని అవసరమైనదని తలచాను. ముస్లిం స్త్రీలకు సహాయపడటానికి నాకు, లిబరల్ పార్టీ ఎక్కువ అండగా నిలిచింది.

తరచు నేను ఎదుర్కొనే ప్రశ్న : నేనెందుకు ఎప్పుడూ ఇస్లాంను, ఇస్లాంలో స్త్రీల పరిస్థితిని విమర్శిస్తూ ఉంటాను ? నా అభిప్రాయాలతో, నా విశ్లేషణతో, నేను మతాన్ని అభాసుపాలు చేస్తున్నానని కొందరు నన్ను నిందిస్తుంటారు. నేను ముస్లిం పురుషులను తెలివిలేనివారని, వారి ఆడవారిని బాధిస్తుంటారని, అన్నానని, నా మీద అభియోగం మోపుతుంటారు. నా విమర్శలను ఆసరాగా చేసుకొని, జాతి విద్వేషులు, తమకు, పేరు తెచ్చుకోవాలనుకునేవారు, ముస్లింలను ఇంకా అణగద్రొక్కుతారంటూ, మరి కొందరు నన్ను దుయ్యబడతారు. నేను, ఇస్లాం స్త్రీలను ఎలా చూస్తున్నదన్న విషయం గురించి మాట్లాడకుండా ఉండలేను. నేను యిలా చేయటానికి 4 కారణాలున్నాయి.

నాకు ఇస్లాం మతం గురించి తెలిసినంతవరకూ, నా అనుభవాలను పురస్కరించుకొని, ముస్లిం స్త్రీల, ఆడపిల్లల దీనమైన పరిస్థితిని మెరుగుపరచటానికి, నా వంతు కృషి చేస్తాను. విశ్వమానవ హక్కులలో నాకు పరిపూర్ణమైన నమ్మకం ఉన్నది. అంతర్జాతీయ మానవహక్కుల సంస్థ (అమ్నెస్టీ ఇంటర్నేషనల్) బోర్డులో ఒక డైరెక్టరుగా నాకు అమ్మాయిలను 'కన్యత్వం' అనే చెరలో కొనసాగిస్తుంటే, నిస్పృహగా ఉంటుంది. ఆడపిల్లలు, పచ్చిగడ్డంత ఫ్రెష్‌గా, వివాహానికి తయారుగా ఉండాలి. ప్రేమ, లైంగిక అనుభవం పెండ్లికి ముందు నిషిద్ధం. బాధేమిటంటే,

# 2

# మనం మనల్ని ఎందుకు విమర్శించుకోలేకపోతున్నాం?

'ఇదీ ఇస్లాం అంటే' అని చెప్పుకోటానికి లేదనేది విమర్శ. ఎంతమంది ముస్లింలున్నారో, అన్ని ఇస్లాంలున్నాయి. ఒక ముస్లిం, ఇస్లాంను, ఒక గుర్తింపు అంటాడు, ఇంకొకరు, నాగరికత అంటాడు, మూడోవ్యక్తి, ఇస్లాం ఒక మతం అంటాడు, మరొకరు గుర్తింపు, నాగరికత, మతమేగాక రాజకీయంగా, సామాజికంగా దారి చూపేది ఇస్లాం అంటాడు. ఇలాంటి తేడాలెన్ని ఉన్నా, ముస్లింలందరూ అనేది ఒక్కటే: 'ఇస్లాం మూల సూత్రాలను విమర్శించరాదు. మార్చరాదు. ఏవిధంగానూ వాటిని వ్యతిరేకించరాదు. ఇస్లాంకు మూలం కొరాన్, ప్రాఫెట్ మహమ్మద్, మాటలు, చేతలు (సున్నా), ప్రతి ముస్లిం, వాటిని నిత్య జీవితంలో, సాధ్యమైనంతవరకూ అనుసరించాలి. ఇక్కడ నేను అడగదలుచుకున్న ప్రశ్న : ఇస్లాం అంటె మనం భయపడాలా? మూల సూత్రాలను, మనం ప్రశ్నించాలి, అంటాను నేను.

భయానకమైన సెప్టెంబరు 11 దాడుల తరువాత, వాటన్నిటికీ మూల సూత్రధారి మహమ్మద్ అట్టా అని తేలింది. అతను ఒక ఉత్తరం రాసి పెట్టాడు -- తాను ఆపని, అల్లా పేరుతో చేశానన్నాడు. స్వర్గంలో తనకు ప్రతిఫలం దొరుకుతుందన్నాడు. అదే ఉత్తరంలో, పై పని చేయటానికి తనని ఆశీర్వదించమనీ, తనకు బలం చేకూర్చమని, అల్లాను వేడుకున్న ప్రార్థన సారాంశం ఉన్నది.

కొద్దికాలం తరువాత, మహమ్మద్ అట్టా తండ్రి టెలివిజన్‌లో కనిపించాడు. తన కొడుకు అలాంటిపని ఎప్పటికీ చేయడన్నాడు. తండ్రికి కోపం, దుఃఖం ముప్పిరిగొన్నాయి. తన కొడుక్కి, అలాంటిపని చేయనవసరం లేదన్నాడు. అతను బాగా చదువుకున్నవాడు (ఈజిప్టు లెక్కల ప్రకారం), శాంతి కాముకుడు, మంచి ఆర్కిటెక్ట్, మంచి భవిష్యత్తు ఉన్న యువకుడు. అతన్ని యూదులు, సిఐఎ, కేసులో యిరికిస్తున్నారన్నాడు. ముమ్మాటికి, తన కొడుకు, అలాంటి పని చేయడు, అని గట్టిగా చెప్పాడు.

అప్పట్లో ముస్లిం రచయితలు, మత శాస్త్రజ్ఞులు, ఇమామ్‌లు, సాధారణ ముస్లింలు ఎదుర్కొంటున్నది ఒక్కటే ప్రశ్న : '19 మంది విశ్వాసులు దేవుని పేరిట అంత హేయమైన పని ఎలా చేయగలిగారు? బిన్ లాడెన్, మతేతరుల మీద యుద్ధానికి, ముస్లింలందర్నీ రమ్మని పిలుపు ఎందుకిచ్చాడు?' 'ఇండొనేసియా, పాకిస్తాన్, బ్రిటిషు ముస్లింలంతా, మతంపేరిట, బిన్ లాడెన చెప్పింది చేయాలని ఎందుకనుకొంటున్నారు?'

ముస్లింలందరు, అట్టా తండ్రి మాదిరిగానే షాక్, కోపం యిలా వ్యక్తం చేశారు - 'ఇంస్లాంకు ఉగ్రవాదాన్ని ఎందుకంటగడుతున్నారు?' అని వారి కోపం. 'ఆ పని చేసింది ముస్లింలు కారు. కొందరు ముస్లిం యువకులు, దిగజారిపోతున్న పశ్చిమ సంస్కృతిననుసరిస్తూ, తాగుతున్నారు. వేశ్యల వద్దకు పోతున్నారు' అని అంటూ సందర్భంకాని కొరాన్ సూక్తులను వల్లించారు. బిన్‌లాడెన్ ముస్లిం కాడు. ఇస్లాం దేశాలలో సెప్టెంబరు 11 విజయం అంటూ, రోడ్లమీద అరుస్తున్నవారంతా, ఇస్లాంను అపార్థం చేసుకున్నారు. ఇస్లాం శాంతికోరే మతం, సహనం కలమతం, ఉదారంగా ఉండే మతం. అల్లాను ప్రేమించేవారు, ఆయన దూతను, గౌరవించేవారెవరు, అన్యమతస్తులకు హాని చేయరు, చంపరు. అలాంటి అకృత్యాలలో పాలుపంచుకోరు,

# 3

# చెరలో కన్య

అరబ్బు నాగరికత, ఇస్లాం ద్వారా, అరబ్బులు కాని సమాజాలలోకి పాకింది. కాని అది పాశ్చాత్య నాగరికతకు చాలా విధాల, బహుదూరంగా ఉంది. అందులో మూడు లోపాలున్నాయి. వ్యక్తికి తగినంత స్వేచ్ఛ లేదు; విజ్ఞాన లోపం; ఆడవారికి ఎలాంటి హక్కులు లేకపోవటం; ఇవి ఆరబ్బులు కాని వారి సమాజాలలో గూడా ఉన్నాయి. వారు ఇస్లాంను ఆశ్రయించి, కొరాన్, హదిత్‌లను అనుసరిస్తున్నారు. అవే వారికి రాజకీయ, ఆర్థిక గైడ్లు. వాటిని అనుసరించేవారు ఎలా జీవించాలో నిర్ణయించుకున్నారు. పాకిస్తాన్‌లో, ఇరాన్‌లో, కొంత వరకు ఇండోనేసియా, మలేసియా, నైజీరియా, ఇంకా టాంజానియాలోనూ, ఇస్లాంను ఆశ్రయించిన తరువాత, వ్యక్తి స్వేచ్ఛ కుంటుపడసాగింది. అదే వెనుకబాటుతనం శాస్త్రీయ విజ్ఞానంలోనూ, ఆడవారికి హక్కులు లేక పోవటంలో కనిపిస్తున్నది.

వారికి అభివృద్ధి చెందే అవకాశం ఉంది, కాని మందకొడిగా ముందుకు సాగుతున్నారు. ఐక్యరాజ్య సమితి ప్రచురించిన అరబ్బు మానవ హక్కుల రిపోర్టును అరబ్బు పండితులే తయారు చేశారు. వారే ఆ మూడు లోపాలను ఎత్తి చూపారు. ఇది అభివృద్ధి పథంలో మొదటి మెట్టు. అరబ్బుల ధనమంతా వారి చమురు వల్ల వస్తుంది. ఆ చమురు వెలికి తీసేది పాశ్చాత్య కార్పొరేషన్లే. వారి ఆర్థికాభివృద్ధి చివరి మెట్టు మీద ఉంది. సబ్-సహారన్ ఆఫ్రికా ఇందుకు మినహాయింపు. నిరక్షరాస్యత

రాజ్యమేలుతుంది. ప్రతి సంవత్సరం అరబ్బు ప్రపంచంలో 330 విదేశీ పుస్తకాలు మాత్రమే అనువదించుకుంటున్నారు. (ఒక్క నెదర్లాండ్స్‌లోనే 5,000, అమెరికాలో 400 పుస్తకాలు అనువదించబడుతుండగా) మానవ హక్కుల పరిస్థితి గూడా విషమంగానే ఉన్నది. అరబ్బు అధికారులు తమ ప్రజలను బలవంత పెడతారు. ప్రజలు అణచివేతకు గురవుతున్నారు. ఆడవారి పరిస్థితి ఇస్లాం ప్రపంచంలో ఉన్నంత దారుణంగా మరెక్కడా లేదని నా అభిప్రాయం. ఐక్యరాజ్య సమితి రిపోర్ట్‌ల ప్రకారం ఆడవారిని పబ్లిక్ రంగంలో, రాజకీయాలలోకి రానివ్వరు. వివాహం, విడాకులు, ఆస్తిహక్కులు, వ్యభిచారం విషయాలలోని చట్టాలు ఆడవారికి బొత్తిగా ఉపయోగపడవు.

పాశ్చాత్య దేశాలలో ప్రవాస ముస్లింల అభివృద్ధికి కూడా ఇస్లాం ప్రపంచంలోని లోపాలు అడ్డుపడుతున్నాయి. వారు తమవెంటే తమ విశ్వాసాలు, సాంప్రదాయాలను తెచ్చుకున్నారు. అక్కడ ముస్లిం మగవారు జైళ్ళలో ఎక్కువ కనిపిస్తున్నారు, అలానే ఆడవారు శరణార్థుల శిబిరాలలో ఎక్కువగా ఉంటున్నారు. గవర్నమెంటు చేసే సహాయం మీదనే ఆధారపడుతున్నారు. చాలామంది ముస్లింలు స్కూళ్ళలోనూ, ఉద్యోగాల్లోనూ, వారికి యిచ్చిన అవకాశాలను సక్రమంగా ఉపయోగించుకోలేకపోతున్నారు. తమ దేశాలలో, లభ్యం కాని స్వేచ్ఛ, పాశ్చాత్య దేశాలలో లభిస్తుంటే, దానిని సరిగ్గా వినియోగించుకోలేకపోతున్నారు.

ముస్లింల పురోగతినాపుతున్నదేమిటి? వారికి, పాశ్చాత్య ప్రపంచానికి ఉన్న తేడాను వారెందుకు అధిగమించలేకపోతున్నారు? మిగతా ప్రవాసుల మాదిరిగా వీరెందుకు పాశ్చాత్య సమాజంలో పాలుపంచుకోలేకపోతున్నారు?

పాశ్చాత్య సామ్రాజ్య వాదం, వారి దేశాల్లోని వాతావరణ పరిస్థితులు ముస్లింలు వెనుకబడటానికి కారణాలుగా కొందరి అభిప్రాయం. చాలా ముస్లిం దేశాలు అకస్మాత్తుగా ఏర్పడ్డాయి. అవి నియంతృత్వాలుగా మారాయి. అక్కడి నియంతలను

# 4

# మనకొక వోల్టేర్ కావాలి

సెప్టెంబరు 11 తరువాత, పాశ్చాత్య దేశాలలో, ఇస్లాంపట్ల విమర్శలు పెరగటం చూస్తున్నాం. వార్తాపత్రికలు, టెలివిజన్, రాజకీయరంగంలో జరిగే చర్చలు - అన్నీ చూసేవారికి ఆ విషయం తేటతెల్లమే. అందరూ అడిగే ప్రశ్న ఒకటే -- రాజ్యాంగబద్ధమైన ప్రజా రాజ్యంతో ప్రస్తుత ఇస్లాం సమంగా తూగగలదా? ఇస్లాం ఆధునిక పరిజ్ఞానంవైపు మొగ్గాలా? ముస్లింలు మూఢ విశ్వాసాలను విడిచి ఉండాలన్నా, ఆవేశాలకు పోకుండా ఆలోచనకు తావివ్వాలన్నా, ఇస్లాంకు ఒక వోల్టేర్ అవసరమా? హేతుబద్ధమైన ఆలోచన, సాధారణ తెలివితేటలు మతాన్ని, పురోహితులను వ్యతిరేకిస్తాయి అనటంలో సందేహం లేదన్నాడు వోల్టేర్ 1800 సంవత్సరంలో. సమగ్రమైన 'ఆలోచనాశక్తిని కోల్పోయినవారికి మతంలో ఉన్న నిజాలు బాగా అర్థమవుతాయి' అన్నాడాయన. జ్ఞానవంతమైన ముస్లిం స్త్రీ గానీ, పురుషుడు గానీ వోల్టేర్ ప్రక్కన నిలబడి, కన్యత్వం సుగుణమని తలచటం -- అజ్ఞానానికీ, విజ్ఞానానికీ మధ్య అడ్డుగోడ కాదనీ -- పసివాళ్ళ మూఢనమ్మకం వంటిదనీ అనగలరా? ఇస్లాంలో అంతర్గతంగా పదునైన విమర్శ అసలెక్కడ ఉన్నది? పాశ్చాత్యులు వోల్టేర్ విమర్శనాత్మక వాణి విని, తమ నైతిక విలువలను, వాటి ఆచరణను తరచి చూసుకోవాలా? థామస్. ఎల్. ఫ్రీడ్‌మన రాసినట్లు, పాశ్చాత్యులు తాముపాటించే నైతిక విలువలను అరబ్బులు, ముస్లింలు పాటించాలనుకోవాలి.

నేటి ఇస్లాం, పాశ్చాత్య నాగరికతల మధ్య, సమన్వయం ఉండాలంటే, ఆ రెండు ప్రపంచాలను పోల్చి చూడాలి.

ఇస్లాం మత మౌఢ్యం, రాజకీయ ఇస్లాం అకస్మాత్తుగా వెలసినవి కావు. అవి విస్తరించుకోటానికి, వేళ్ళూనుకోటానికి, ఒక ప్రదేశం కావాలి. అవి సెప్టెంబరు 11 నాటికి మననెదుర్కొనే ముందు, అవి భయంకర రూపం దాల్చటానికి ముందు, వాటి వెనక చాలా కృషి దాగి ఉంది. ఇస్లాం జగత్తులో, అనునిత్యం నేర్పుతున్న విషయాలలో, ఆ ప్రదేశం  దాగి ఉన్నది. మూఢ మత మనస్తత్వం, ఆఖరుగా ఉగ్రవాదానికి దారితీసే పరిస్థితి, ఇస్లాం బోధ నలలోనూ, వాటిని  నిత్య జీవితంలో ఆచరించటంవల్ల ఏర్పడిందే.

రచయిత లియోన్ డి వింటర్  పాశ్చాత్యులకూ, ఉగ్రవాదులకూ మధ్య, మూడవ ప్రపంచయుద్ధం, జరుగుతున్నదన్నాడు. అనేక ఇస్లాం దేశాలలో జరుగుతున్న చెడు సంఘటనలవైపు, ఆయన వేలెత్తి చూపుతున్నాడు. మూడవ ప్రపంచయుద్ధమని ఆయన అన్నదానితో, నేను ఏకీభవించకపోయినా, ఇస్లాం ప్రపంచాన్ని ఆయన యథాతథంగా చూపారన్నది వాస్తవం. డి వింటర్, సెప్టెంబరు 11 ఘాతుతుకం జరిపిన ఉగ్రవాదులు, వారి అనుచరుల సిద్ధాంతాలను చక్కగా వర్ణించాడు. వారు తమ చేష్టలను దైవన్యాయం అంటారు. వారి మత సిద్ధాంతాలను చక్కగా వర్ణించాడు. వారి మత సిద్ధాంతంలో బలం, బలహీనత, ఆధిక్యత, తక్కువతనం, శాశ్వతం, అశాశ్వతం, తేటతెల్లం, అగమ్య గోచరం అనేవి, చోటు చేసుకున్నాయి.

నా అనుభంలో, ఇస్లాం ప్రపంచం ఉన్నతులు, క్రిందివారు అనే సిద్ధాంతం మీద ఆధారపడి ఉన్నది. అల్లా సర్వశక్తిమంతుడు, మనిషి ఆయనకు బానిస, ఆయన సూత్రాలు పాటించాలి. కొరాన్‌లో రాసున్న దాన్ని నమ్మేవారు, అల్లా, ప్రాఫెట్ మహమ్మదును ఒప్పుకునేవారు ఇతర మతస్తులకంటే ఉన్నతులు. ఈ ముస్లింలు నమ్మకం సడలిన వారికంటె, అపనమ్మకం లేనివారికంటె గొప్పవారు, పురుషులు

# 5

# తప్పు ఎక్కడ జరిగింది ?

పాశ్చాత్యులు పాటించే విలువలు, జీవనస్థాయికి, ప్రవాసులుగా గూడా ఎదగాలని ఆశిస్తారు. వారితో మమేకం చేసేందుకు జరిగే చర్చల్లో, పాశ్చాత్యులు, ముస్లింలు ఆ స్థాయికి ఎదగ పోవటాన, వారి సమాజంలో ఇమిడిపోలేకపోతున్నారని, ముస్లింలను తక్కువ చేసి మాట్లాడతారు. పాశ్చాత్యులు బహుభార్యాత్వం, పగసాధింపు, స్త్రీలను హీన పరచటాన్ని నిరసిస్తారు. కాని ముస్లింలు అలా ప్రవర్తించటానికి గల కారణాల వైపు దృష్టి పెట్టరు. మేము చదువులు చదివి, మంచి ఉద్యోగం సంపాదించాలనుకుంటాం. స్కూలు చదువులు కొనసాగించక పోవటానికీ, నేర ప్రవృత్తి పెరగటానికీ మధ్య సంబంధం చూస్తున్నాం. అయినా, అందుకు కారణమవుతున్న మా మత పునాదులూ, మా సంస్కృతిని గురించి చర్చించం. అనూచానంగా వస్తున్న ముస్లింల ఆచారాలూ, ప్రాచీన మత భావాలు, మమేకం కాకుండా అడ్డు పడుతున్నాయని చర్చ ముగిస్తాం.

'పాత భావాలు, అలవాట్లూ' ముస్లింలను చాలా కాలం వరకూ వదలవు. పట్టు వీడని ఇమామ్‌ల భావాలూ, పరాయి దేశంలో ఉండే, ముక్కూ మొహం తెలియని వ్యక్తులతో పెళ్ళిళ్ళు, ఇస్లాం బోధనలంటే అతి శ్రద్ధచూపటం, మత మౌఢ్యులు నడిపే టి.వి. ఛానళ్ళూ ముస్లింలను పట్టిపీడిస్తున్నాయి. పాశ్చాత్యులతో ఏకం కావాలనే పథకాన్ని అమలు చేయాలనేవారు, మెజారిటీ ముస్లింలు నాగరికత

పరంగా తక్కువగానే ఎదగగలరనే సత్యాన్నీ, సామాజికంగా ఎక్కువ అవకాశాలు వారు పొందక పోవటాన్నీ పట్టించుకోవాలి.

ఇస్లాం సూత్రాలూ, కాలంతీరిన ఆచారాలను పాటించటాన వారికీ పాశ్చాత్యుల సాధారణ విలువలు, వారి స్థాయికీ మధ్య సంఘర్షణ వస్తుంది. ఆతిథ్యమిచ్చే పాశ్చాత్యుల స్థాయికి ఎదకగపోవటం, వారి మాతృదేశపు స్థాయికే పరిమితం అయి ఉండటం వల్ల, ముస్లింలు నెదర్లాండ్స్‌లో సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడి ఉంటున్నారన్నారు. కరెన్ ఆమ్ స్ట్రాంగ్, బెర్నార్డ్ లూయీస్, డేవిడ్ ప్రైస్‌జోన్స్ - ఆ ముగ్గురి రచనల ప్రకారం ఇస్లాంలో విశ్వాసం మూలంగానే వారు నవీనయుగానికి ముందటి ఆచారాలు, సంస్కృతినే గట్టిగా నిలుపుకుంటున్నారనేది విదితం. ఇస్లాంలో నాగరికత, మతం మధ్య సన్నిహిత సంబంధం ఉన్నది. కొరాన్‌లో సూత్రాలను న్యాయబద్ధమని ముస్లింలు పాటిస్తారు, అవి పాశ్చాత్యులు ఒప్పుకోరు. ముస్లింలు మతంలో బందీలుగా ఉండటాన, మానసికంగా ఎదగకుండా ఉన్నచోటే నిలిచి పోతున్నారు.

నవీన కాలానికి ముందున్న మానసిక స్తబ్ధత ముస్లింలను పాశ్చాత్యులతో మమేకం కాకుండా చేస్తున్నది. ఈ సమస్యకు నాలుగు వేరు వేరు పరిష్కారాలున్నాయి.  ఒకటి, రాజకీయ - న్యాయ సంబంధమైనది. రెండవది - సామాజిక - ఆర్థిక సంబంధమైనది. మూడవది - బహుళ సంస్కకృతుల సమ్మేళనం. నాలుగవది : సామాజిక సాంస్కృతిక సంబంధం. ఇవన్నీ ముస్లిం ప్రవాసుల మత - సాంస్కృతిక పూర్వాపరాలను పరిగణలోకి తీసుకుంటాయి.

## సామాజిక సంబంధం

సూరినామ్, యాంటిలీస్ (క్రిస్టియన్) ఘనా, చైనా (కొన్ని మతాలు) నుండి వచ్చిన ప్రవాసులకు గూడా సమస్యలున్నాయి. కాని ఆధునిక పశ్చిమ సమాజాల్లో ఇమడటంలో ముస్లింలు ఎక్కువ ఇబ్బందులు పడుతున్నారు. ఆ తేడా వారి మతం,

# 6
# నేను, స్వేచ్ఛాజీవిగా మారిన విధానం, క్లుప్తంగా వివరిస్తాను

నాయీ ఇంటర్వ్యూ నాటికి, నన్ను చంపుతామని వచ్చిన బెదిరింపుల వలన, నేను నెదర్లాండ్స్ వదలి వెళ్ళి, దాక్కోవలసి వచ్చింది. నేను నెదర్లాండ్స్ మరల తిరిగి వస్తే, మీడియా దృష్టి నా మీద పెరుగుతుంది; ఇస్లాంను విమర్శించిన నల్లజాతి స్త్రీగా నన్ను చూపుతారు. ఇప్పుడు నా చుట్టూ తిరుగుతున్న ఈ మ్యాజిక్, కొంత కాలానికి సమసిపోతుంది. ప్రస్తుతం నా విమర్శ అంతా ముస్లిం స్త్రీలు డచ్ సమాజంలో మమేకం కాకుండా, ఇస్లాం మతం, సంస్కృతి, అడ్డుపడుతున్నాయన్న దానిమీదే.

నేనీ నిర్ణయం తీసుకొని, ఎలాంటి ప్రమాదాన్ని కొని తెచ్చుకుంటున్నానో, నాకు తెలుసు. వ్యతిరేక విమర్శలు నన్ను ఆశ్చర్యపరచలేదు. ఇది వివాదాస్పదమైన విషయం. నేను యిలాగే కొనసాగితే, భయంకరమైన పరిణామాలను ఎదుర్కోవాలనీ తెలుసు. వ్యతిరేకుల ఆగ్రహం నాకు తెలియందికాదు. ఈ వాతావరణంలో వేడి కొంతకాలానికి చల్లబడుతుంది. ఇప్పుడు నేను చెపుతున్న విషయాలు, అప్పుడు, ఎదుటి వారిలో ఆవేశాలను ఉవ్వెత్తున లేపకుండా చెప్పవచ్చు. మరి కొందరు కూడా బాహాటంగా ముస్లిం స్త్రీల స్వేచ్ఛను గురించి, వారి అక్షరాస్యత గురించి మాట్లాడుతున్నారు. స్త్రీ వాదం ముందుకు సాగుతున్నది.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Matapanjaramlo+Kanya**

* * *